Centre for
Climate Change
and Sustainability

## <u>3 CS మీడియా ఫెలోషిప్</u>

## <u>ఉపాంత(మార్జినలైజ్డ్) కమ్యూనిటీల నుంచి వాతావరణ జర్నలిజం</u>

3CS మీడియా ఫెలోషిప్ భారతదేశంలో వాతావరణ మార్పుకు సంబంధించి, ప్రత్యేకించి ఉపాంత ప్రాంతాల్లో నివసిస్తున్నవారి జీవితాలపై ఇదెలాంటి ప్రభావాలని చూపుతుంది అనే విషయాన్ని గురించి చేసే వార్తాకథనాలకు సహాయం చేస్తుంది. క్షేత్రస్థాయిలో పనిచేసే విలేఖరులకు తగినంత సమయం, వనరులు ఉంటే వాతావరణ మార్పుకు సంబంధించి ప్రజాచర్చల సమాచారాన్ని నివేదించడానికి వారు ఎటువంటి పాత్రికేయ కథనాలను ఎంపిక చేసుకుంటారు? ఎటువంటి అవకాశాలు లేని ప్రజల దైనందిన జీవితాలను వాతావరణ మార్పు ఎలాంటి దుష్పరిణామాలకు గురిచేస్తుంది? పేదరికంలో మగ్గుతున్న ప్రజల జీవితం, ఆరోగ్యం, ఉపాధులపై దీర్ఘకాలికంగా ఇది ఎలాంటి ప్రభావం చూపుతుంది?

ఈ ఫెలోషిప్ నిరుపేద కమ్యూనిటీల పాత్రికేయులకు ఇటువంటి కథనాలు రాయడానికి నేరుగా ధనసహాయం చేస్తుంది. సెంటర్ ఫర్ క్లైమేట్ ఛేంజ్ మరియు సస్టయినబిలిటీ తమ తరువాతి ప్రచురణలలో బహు భౌగోళికప్రాంతాలను గురించి కథనాలను రాయించాలని తలపోస్తోంది. ప్రస్తుతం ఈ ప్రత్యేక ఆరంభ మాడ్యూల్ లో *ద్వీపకల్ప భారతదేశంలో* (భారత తీరప్రాతంలో) వాతావరణ మార్పును గురించి ప్రముఖంగా రాస్తున్నవారిపైనా, వారు రాస్తున్న వార్తాకథనాలపైన ముఖ్యంగా దృష్టి కేంద్రీకరిస్తుంది. ఇంగ్లీషులోను, కర్నాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేంద్రపాలిత ప్రాంతలైన పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్& నికోబార్ దీవులలో మాట్లాడే భాషలలో ఏదైనా ఒకదానిలో కథనాలు రాసే పాత్రికేయులు దీనికి దరఖాస్తు చేసుకోవచ్చు.

**ఫెలోషిప్ గ్రాంటు:** నలుగురు పాత్రికేయులకు ఫెలోషిప్ మంజూరు చేస్తారు. ఆదివాసి, దళిత పాత్రికేయులకు ప్రాధాన్యం ఉంటుంది.

ఫెలోషిప్ గ్రాంటు ఒక్కొక్కరికి రూ. 4,00,000/- కిందివిధంగా చెల్లిస్తారు.

| | |
|---|---|
| ఏప్రిల్ 1 | రూ. 2,00,000 (ఎంపికైనప్పుడు) |
| మే 31 | ప్రగతి నివేదిక సమర్పించాలి.<br>(సంస్థ రికార్డుల కోసం ఖర్చుల వివరాలు సమర్పించాలి.) |
| సెప్టెంబర్ 1 | రూ. 1, 00,000 (వార్తాకథనం కోసం తమ పర్యటనల పిమ్మట సమగ్రంగా రాసిన సంక్షిప్త కథనం సమర్పించాలి.) |
| నవంబర్ 1 | రూ. 1,00,000 (తుది కథనం, అనువాదం మరియు ఖర్చుల పూర్తి వివరాలు సమర్పించాలి.) |

**ఫెలోషిప్ కాలవ్యవధి:** ఏప్రిల్ 1- నవంబర్ 30, 2022

| | |
|---|---|
| **వార్తాకథన కాలం& కథనం గడువులు** : ఏప్రిల్ 1- నవంబర్ 30, 2022 | |
| ఆగస్ట్, 31 | కథనం ముఖ్యాంశాల మేలుప్రతి (500 పదాలు) |
| సెప్టెంబర్30 | మేలుప్రతి సమర్పణ |
| **అనువాదం + మూల్యాంకన** : అక్టోబరు 1- డిసెంబరు 31, 2022 | |
| అక్టోబరు 1- అక్టోబరు 31 | అనువాదం |

| | |
|---|---|
| అక్టోబరు 15- నవంబరు 15 | కమిటీ మూల్యాంకన |
| **ప్రచురణ**: కమిటీ మూల్యాంకన జరిగిన 3 నెలల లోపు. | |

**దరఖాస్తు చేయాల్సిన సమయం:** ఫిబ్రవరి 1 - మార్చి 15, 2022. పాత్రికేయులు తమ ప్రతిపాదనను ఒక్క పుటలో రాసి దరఖాస్తు చేయవచ్చు.

**ప్రతిపాదనకు కావలసినవి**: పాత్రికేయులు కింద పేర్కొన్న పత్రాలను జత చేస్తూ తమ దరఖాస్తులను 3cs.mediafellowship@ashoka.edu.in అనే మెయిల్ చిరునామాకు పంపించాలి. సబ్జెక్ట్ దగ్గర "Application for 3CS Media Fellowship" అని పేర్కొనాలి.

- తమ వార్తాకథన ప్రాంతాన్ని, అప్పటివరకు తమ అభిప్రాయాలను వెలిబుచ్చడానికి అవకాశం కలగని సామాన్యుల దృక్కోణాలను స్పష్టంగా పేర్కొంటూ వాతావరణ మార్పు కు సంబంధించిన 5 నూతన వార్తాకథనాల ఇతివృత్తాలు.

  ఈ ఇతివృత్తాలు క్షేత్ర స్థాయిలో ఉన్న అనేక లక్షణాలను సూక్ష్మస్థాయిలో పరిశీలించి రాసిన కథనాలమాలిక రూపంలో కాని ఐదు భిన్నమైన కథనాల ఇతివృత్తాలు కాని కావచ్చు. ఇవి ప్రచురణలో ఒక్కొక్కటి 1000 పదాలు ఉండాలి.

- దరఖాస్తుదారు పూర్తి అర్హతలు, అంతకుముందు ప్రచురింపబడిన రెండు కథనాల ప్రతులు.
- ఒక గుర్తింపు ధ్రువపత్రం.

**దరఖాస్తు చేయదగినవారు**: దక్షిణ భారతదేశంలోని కర్నాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేంద్రపాలిత ప్రాంతాలైన పుదుచ్చేరి, లక్షద్వీప్, అండమాన్& నికోబార్ దీవులలోని ఉపాంత (మార్జినలైజ్డ్) కమ్యూనిటీలకు చెందిన విలేకరులు. ఆదివాసీ, దళిత పాత్రికేయులకు ప్రాధాన్యం. ప్రత్యేకించి మహిళలను దరఖాస్తు చేసుకోమని ప్రోత్సాహం.

**దరఖాస్తులను పరిశీలించేవారు**: త్రిసభ్య కమిటీ- మీడియా భాగస్వాములనుంచి ఇద్దరు ప్రతినిధులు, సెంటర్ ఫర్ క్లైమేట్ ఛేంజ్ మరియు సస్టయినబిలిటీ (3CS) నుంచి ఒకరు — నిర్ణాయక కమిటీగా ఉంటుంది. ప్రాజెక్ట్ మొదలు పెట్టాల్సిన గడువుకు ముందు ఈ సమాచారాన్ని పారదర్శకంగా తెలియజేయడం జరుగుతుంది.

**సమర్పించిన కథనాలను అనువాదం చేసేవారు**: సెంటర్ ఫర్ క్లైమేట్ ఛేంజ్ మరియు సస్టయినబిలిటీ వారు అనువాదాలకు సహాయం చేస్తారు.

**కథనాల ప్రచురణ**: పూర్తయిన కథనాలను ప్రచురించడానికి మీడియా భాగస్వాములతో కలసి సెంటర్ ఫర్ క్లైమేట్ ఛేంజ్ మరియు సస్టయినబిలిటీ చర్యలు తీసుకుంటుంది.

---

ఫెలోషిప్ కు చెందిన అన్ని ప్రశ్నలను 3cs.mediafellowship@ashoka.edu.in కు పంపగలరు.